పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# పెన్ పవర్ వార్తకు స్పందన...

## శిధిల పాఠశాల భవనాలు కూల్చివేత..







**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 23**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో 65 సంవత్సరాల నాడు నిర్మాణం చేసిన పాఠశాల భవనము గత కొన్ని సంవత్సరాలుగా శిధిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పిల్లలకు ఎక్కడ ప్రమాదం జరుగుతుందని ఆందోళన చెందేవారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పలుసార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో ఈనెల 12వ తేదీన " శిధిల భవనాలను తొలగించండి విద్యార్థుల ప్రాణాలను కాపాడండి " అంటూ పెన్ పవర్‌లో ప్రచురిత కావడం రాష్ట్ర ప్రభుత్వం కూడా పది రోజుల నాడు సురక్షితం భవనాలను తొలగించాలంటూ సర్కిల్ జారీ చేయడంతో ఉన్నత అధికారులు స్పందించడంతో ఇవాళ చిల్లకూరు శిధిల భవన పాఠశాలను కూల్చి వేశారు. దీనితో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మొత్తం స్థలం చదునుగా చేసి రోడ్డు విస్తరణలో భాగంగా క్రిందకు చేరిన స్థలాన్ని పైకి లేపి పాఠశాలలో నీరు నిల్వ ఉండకుండా చేస్తే విద్యార్థులకు ఆట స్థలం సౌకర్యం ఉంటుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో

# స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 23**

కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పారిశుధ్య నిర్వహణపై మన్- సూన్- సైజిన్ కార్యక్రమం అవగాహనా ర్యాలీని పురపాలక సంఘ కార్యాలయము నుండి గంగమ్మగుడి వీధి,బజారువీధి,జవిలి వీధి మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించామని ఆయన తెలిపారు.అన్ని వార్డు పరిధిలో కూడా ఆవార్డు సచివాలయ సిబ్బంది మరియు కౌన్సిలర్,ప్రజా ప్రతినిధులచే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. జరిగినది.ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా దోమల పెరుగుదల నివారించడము,నీటి నిల్వల ద్వారా సంక్రమించే వ్యాదులు (కలరా,టైఫాయిడ్, విరోచనాలు)మరియు వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులు (డెంగ్యు,మలేరియా, చికెన్ గున్యా) వచ్చే ప్రమాదాల నివారణ చర్యలపై తగు సూచనలు చేశామన్నారు.అన్ని గృహాల వద్ద నీటి నిల్వఉన్న ప్రాంతాలు, తొట్టెలు,ప్లాస్టిక్ టైర్లు, కొబ్బరి చిప్పలు ఎప్పటికప్పుడు తొలగించి,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అయనతో బాటు మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.స్నేహప్రియ,టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఇందిర,మెప్మా బాబా, పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,సిఓలు,ఆర్పిలు,మహిళా సంఘ సభ్యులు,పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు నరసింహులు,మిలటరీ సిద్దయ్య,నాగమణి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక సాగర్‌లో సమస్యలు పరిష్కరించండి

### లేకుంటే ఆందోళనకు దిగుతాం -తిరుపతి నగరపాలక సంస్థ అధికారులకు కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక

### రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం -నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ హామీ.

వినాయకసాగర్‌లో పూడిక తీయకపోవడం మరియు దుర్గంధంతో సాగర్‌లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది



వినాయకసాగర్ పార్కులో పొదలు పెరిగి, విషకీటకాలు సంచరిస్తున్నాయి



వినాయకసాగర్‌పార్కులో అస్తవ్యస్తంగా వున్న వ్యాయామ పరికరాలు పట్టించుకునే నాధుడే లేడు






Tirupati City Congress Committee
Andhra Ratna Bhavan, Vijayawada, A.P.
Cell : 9949997770
9440865550
Gowdaperu Chitti Babu
President
Tirupati City Congress, A.P

.2.

ఇక్కడ ఉన్న పార్కు పిల్లలకు, పెద్దలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. కానీ కొన్ని క్రీడా పరికరాలు విరిగిపోయి ఉన్నాయి. వీటిని మరమ్మతు చేయకుండా అలాగే పక్కన పడేసి ఉన్నారు. కొన్నింటిని కిందపడకుండా అలాగే పైన ఉంచి ఉన్నారు. మరి కొన్ని దెబ్బతిని ఊడిపోవడానికి సిద్దంగా ఉన్నాయి. జంతువుల బొమ్మలు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. మీరు వీటిని పరిశీలించి పూర్తిగా మరమ్మతుకు గురైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న వాటిలో కొత్త విడిభాగాలను ఏర్పాటు చేయాలని, పక్కన పడేసినవాటిని తొలగించాలని కోరుతున్నాము. చిన్న పిల్లలు ఎక్కువ మంది ఇక్కడ ఆడుకుంటున్నారు. ఈ విరిగిన పరికరాల వల్ల వారు గాయాలపాలైయ్యే అవకాశం ఉందని గుర్తించి తక్షణం వాటిని మరమ్మతు చేయగలరని కోరుతున్నాము. పార్కులో పొదలు పెరిగాయి. సాయంత్రం, ఉదయం వేళల్లో ఇక్కడ విష కీటకాలు సంచరిస్తున్నాయి. వాకర్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు మరియు సాగర్ నందు లైట్లు చాలావరకు పాడై వున్నవి. వీటిని బాగు చేయకపోతే విషపురుగుల వలన ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నది.

కనుక పై సమస్యలను మీరు పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోగలరని కోరుతున్నాము. లేనిపక్షంలో ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని తమరికి తెలియజేస్తున్నాము.

ఇట్లు
(గౌడపేరు చిట్టిబాబు)
అధ్యక్షులు,
PRESIDENT
TIRUPATI CITY CONGRESS COMMITTEE
TIRUPATI DISTRICT

Resi : D.No. 7-1-46, Subbareddy Nagar, 2nd Street, A.K. Palli Road,
Tirupati - 517501, Tirupati Dt., A.P. E-mail : chittybabu2244@gmail.com

**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 23**

తిరుపతి వినాయక సాగర్లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని లేకుంటే తాము ఆందోళనకు దిగుతామని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నగరపాలక సంస్థ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో వినాయక చవితి సంబరాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనాలకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది నగరంలో యువత, ప్రజలు వినాయక విగ్రహాలను కొలువు తీర్చి ప్రత్యేక పూజలు చేయడం ఏడాదికి ఏడాది పెరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 27న వినాయక చవితికి పోలీసుల అనుమతితో నగరంలో వివిధ ప్రాంతాల్లో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను కొలువుజేర్చి పూజలు చేయడానికి ప్రజల సిద్ధమయ్యారన్నారు. వందల సంఖ్యలో వచ్చే వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే కోనేరు పూడిక తీయడంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది వినాయక విగ్రహాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నిమజ్జన కోనేరులో పూడిక తీయకుండానే నీటిని నింపేశారని తెలిపారు. నిమజ్జన సమయంలో తాము తెచ్చిన విగ్రహాలు నీటిలో పూర్తిగా మునగకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. ఇప్పటికైనా నిమజ్జన కోనేరు పూడికతీతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటుగా వినాయక సాగర్ చెరువు అపరిశుభ్రంగా ఉన్న కారణంగా విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తోందని తెలిపారు. ఇక్కడి పార్కుకు ఉదయం, సాయంత్రం వాకింగ్కు వచ్చే ప్రజలు చెరువు పరిసర ప్రాంతాల్లో నిలబడలేకపోతున్నారని తెలిపారు. ఆరోగ్యకర వాతావరణ కోసం వచ్చేవారికి దుర్గంధ పూరిత వాతావరణం ఎదురవుతోందని వివరించారు. చెరువును శుభ్రం చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటుగా చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని వారు సూచించారు. దీంతోపాటుగా పార్కులోని చిన్న పిల్లల ఆట వస్తువులు, బొమ్మలు దెబ్బతిన్నాయని కొన్ని రంగులు వెలసి చూడటానికి ఇబ్బంది కరంగా ఉన్నాయని చెప్పారు. వెంటనే ఇక్కడ ఏర్పాటు చేసిన బొమ్మలకు రంగులు వేయించాలని దెబ్బతిన్న చిన్నపిల్లల ఆట వస్తువులను మరమ్మతు చేయించాలని కోరారు. పెద్దలు వ్యాయామం కోసం ఏర్పాటుచేసిన ఎక్సర్సైజ్ పరికరాలు సైతం కొన్ని విరిగిపోయి ఉన్నాయని మరికొన్ని ఊడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. వాటిని కూడా ప్రజలకు ఉపయోగపడేలా వినియోగంలోకి తేవాలని వారు తెలియజేశారు. పిల్లలు ఆడుకునే ప్రాంతాల్లో పెద్దలు వాకింగ్ చేసే ప్రాంతాల్లో దట్టమైన పొదలు ఉన్న కారణంగా విషపురుగులు సంచారం ఎక్కువైందని ఈ ప్రాంతంలో పెరిగిన పొదలను తొలగించాలని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నేతలు అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల్లోగా ఈ సమస్యలన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అలాగే పార్కులో పచ్చదనం పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, లైట్లును ఏర్పాటు చేస్తామని, చెరువు నుంచి దుర్గంధం రాకుండా చర్యలు చేపడతామని, దెబ్బతిన్న వ్యాయామ పరికరాలు, పిల్లల ఆట వస్తువులను తనిఖీ చేసి పాడైన వాటిలో కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. అదనపు కమిషనర్ సానుకూల స్పందన పై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, డి సి సి ప్రధాన కార్యదర్శి కళంధర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్, జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శులు తలారి గోపీచంద్, కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గొడుగుచింతల గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, కేకేసి తిరుపతి అధ్యక్షులు దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత జీవితం మరొకటి ఉంది : రేహాన్



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 23 :**

ఇహలోకంలోని మనిషి జీవితం అశాశ్వతమని ఇది ఒక మజిలి అని గుర్తించాలని శాశ్వత జీవితం మరణం తరువాత ఉంటుందని దాని కోసం అన్వేషించాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్ ప్రార్థనల అనంతరం ఆయన మాట్లాడుతూ మనం ఈ జీవితమే శాశ్వతమని భావించి పది తరాలకు సరిపడ్డ సంపాదనకు పాటు పడతామన్నారు. మనల్ని పుట్టించిన అల్లాహ్ ఆదేశాలను తుంగలో తొక్కుతామని కానీ శాశ్వత జీవితం ఉందనే విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. ఈ లోకంలో మంచి చేస్తే స్వర్గస్తులౌతామనే సత్యాన్ని గ్రహించాలన్నారు. మనిషికి మరణం అనేది తప్పదని బతికున్నపుడే అల్లాహ్ ఆరాధనలతో మెప్పించి స్వర్గస్తులు కావటానికి ఇప్రయత్నించాలన్నారు. ఈ సందర్భంగా నమాజు అల్లాహ్ తో సరాసరి కలిపే సాధనమి ప్రతి ఒక్కరు -ఏకాగ్రతతో కూడిన నమాజులను ఆచరిస్తే అల్లాహ్ కరుణ, దయకు దగ్గర కావాలని సూచించారు.

## నేడు జన విజ్ఞాన వేదిక మహాసభలు

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 23**

జన విజ్ఞాన వేదిక (జే.వి.వి) జిల్లా మహాసభలు 24 తేది న (ఆదివారం) ఉదయం 10 గంటలకు గూడూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా మహాసభల గోడప్రతులను జే.వి.వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, 32 ఏళ్లుగా సైన్స్ ప్రచారం, మూఢనమ్మకాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు వేదిక కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులో సమాజ ప్రయోజనార్థం మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, గూడూరు ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు హాజరవనున్నారనీ తెలిపారు.


గోడప్రతుల ఆవిష్కరణ ..: కార్యక్రమంలో ఇబ్రహీం, అరుణ్,చెంచు నారాయణ, రామమోహన్, సుబ్బారావు, సుమన్ రెడ్డి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి మేయర్ ఎన్నికల హింసపై జాతీయ మనవ హక్కుల కమిషన్ దర్యాప్తు కొనసాగింపు

## 6 వారల లోపల దర్యాప్తు నివేదిక సమర్పించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ డీజీపీకి ఆదేశం

## ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు లేకపోవడం అనుమానాస్పదం - ఎంపీ గురుమూర్తి.



| Address | FLAT NO. 202, NARMADA APARTMENT, DR. B.D. MARG, NEW DELHI | | |
|---|---|---|---|
| District | CENTRAL DELHI | State | DELHI ( 110001 ) |

Incident

| Incident Place | TIRUPATI ( SHRI BALAJI) | Incident Date | NA |
|---|---|---|---|
| Incident Category | MISCELLENOUS | | |
| Incident District | SRI BALAJI | Incident State | ANDHRA PRADESH |







**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 23**

తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా చోటుచేసుకున్న తీవ్ర గందరగోళం, హింసాత్మక ఘటనలపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతోంది. ఫిబ్రవరి 3 2025 న జరిగిన సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కేలా ఉండటమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘనలకు, ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినడానికి కారణమయ్యాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల రోజున తమ పార్టీ కార్పొరేటర్లతో కలిసి తాను ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు దాడి చేసి, అద్దాలు పగలగొట్టి, డ్రైవర్‌పై దాడి చేసి, టైర్ల గాలి వదిలేసిన ఘటన రికార్డులోనూ ఉందని ఎంపీ వివరించారు. ఈ ఘటన పోలీసుల సమక్షంలోనే జరిగినప్పటికీ, కేసు నమోదు సమయంలో పలువురు నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేకపోవడం అనుమానాస్పదమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల అనంతరం ఎంపీ గురుమూర్తి సమర్పించిన ఆధారాలు, మీడియా రిపోర్టులు, హైకోర్టు ఆదేశాలను కూడా జాతీయ మానవ హక్కుల కమిషన్ పరిశీలనలోకి తీసుకుంది. ఎఫ్ఐఆర్ నం.18/2025 ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయినప్పటికీ, దర్యాప్తు సక్రమంగా జరగడం లేదని ఎంపీ వాదించారు. ఈ నేపథ్యంలో కమిషన్ వరుసగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి నివేదికలు కోరింది. ఫిబ్రవరి 21, జూన్ 20, ఆగస్టు 22 తేదీల్లో మూడు విడతలుగా అదనపు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. డీజీపీ సమర్పించిన నివేదికలో ఎన్నికల భద్రత కోసం 133 మంది పోలీసులు, సీసీ టీవీ ఫుటేజిలు, డ్రోన్లను వినియోగించినప్పటికీ పోలింగ్ కేంద్రానికి 400 మీటర్ల దూరంలో దాడి జరిగిందని, దాని ఫలితంగా ఎన్నిక వాయిదా పడిందని పేర్కొన్నారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు 210 మంది అదనపు పోలీసులు, పెట్రోలింగ్ బృందాలను వినియోగించి ఫిబ్రవరి 4న ఎన్నికలు నిర్వహించామని నివేదికలో వెల్లడించారు. ఇదిలా ఉండగా 6 వారాల లోపల ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు నివేదికను తమకి సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. అయితే ఎఫ్ఐఆర్‌లో 17 మందికి పైగా నిందితుల పేర్లు లేకపోవడం, దాడికి పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలపై కమిషన్ ఇంకా దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ సంఘటనలు రాజకీయ ప్రతీకారం, అధికార దుర్వినియోగం, ప్రజాస్వామ్య వాదాన్ని అణచివేయాలనే ప్రయత్నానికి నిదర్శనమని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

# రౌడీషీటర్లపై పోలీసుల ఉక్కుపాదం



**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 23**

రాష్ట్రవ్యాప్తంగా రౌడీషీటర్లపై పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా గూడూరు పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు, గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లపై డి.ఎస్.పి గీత కుమారి ప్రత్యేక దృష్టి పెట్టారు. లేడీ డాన్ అరుణ ప్రియుడు శ్రీకాంత్ గూడూరుకు చెందినవాడే కావడంతో ఆయన అనుచరగణం ఈ నియోజకవర్గం వ్యాప్తంగా క్రియాశీలకంగా ఉన్నారని పోలీసులు గుర్తించారు. అందువల్ల వారందరినీ బైండోవర్ చేసి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు.

# సలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు అందజేత




**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 23**

గూడూరు పట్టణానికి చెందిన సలాం ట్రస్ట్ సభ్యులు శనివారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల లైబ్రరీకి ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలను అందించారు. అలాగే విద్యార్థులకు 500 నోటుపుస్తకాలు కూడా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ పుస్తక పఠనంతో జ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం భారతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే మేధావులు రచించిన పలు గ్రంథాలు, చారిత్రాత్మక రచనలు, నోటు పుస్తకాలను అందించిన సలాం ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మొగల్ రఫీ, జయచంద్రా రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి సుబ్బారెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ





**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,23**

ఏర్పేడు మండలం పాతవీరాపురంలో గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గ్రామ పెద్ద సీనియర్ రాజకీయ నాయకులు రెడ్డి వారి సుబ్బారెడ్డి మరణించడంతో పూలమాలతో ఆయన మృతదేహానికి.శ్రద్ధాంజలి ఘటించిన.డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి. రెడ్డి వారి మోహన్ రెడ్డి పాతగుంట గురువారెడ్డి మునస్వామి రెడ్డి జయశంకర్ రెడ్డి మునిశేఖర్ రామ్ రెడ్డి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పురవీధులలో విహరించిన శివపార్వతులు

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 23 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్లు పురవీధులలో విహరించారు. ముందుగా ఆలయ అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించి కర్పూర నీరాజనాలు పట్టారు.




# సరస్వతి కండ్రిగ గ్రామంలో శ్రీ శ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి బ్రహ్మోత్సవాలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 23 :**

గొలగమూడి వెంకయ్య స్వామి ఒక పవిత్రమైన సాధువు. ఆయన ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లాలోని గొలగమూడి గ్రామంలో నివసించి, అక్కడే మహాసమాధి పొందారు. భగవాన్ శ్రీ వెంకయ్య స్వామిగా పిలవబడే ఆయన, తన ఆధ్యాత్మిక బోధనలు, అద్భుతాలు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల తన అంకితభావానికి ప్రసిద్ధి చెందారు. ఆయన భక్తులు ఆయనను దైవంగా భావిస్తారు. ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ గ్రామంలో గొలగమూడి శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ప్రతి ఏటా అందరూ కలిసి ఆరాధనలో జరుపుకుంటారు.

**జననం మరియు బాల్యం:** భగవాన్ శ్రీ గొలగముడి వెంకయ్య స్వామి నెల్లూరు జిల్లాలోని నాగుల వెల్లటూరు గ్రామంలో జన్మించారు. శ్రీమతి సోంపల్లి పిచ్చమ్మ, శ్రీ పెంచలయ్య దంపతులకు ఆయన పెద్ద కుమారుడు, అని కొన్ని వనరులు పేర్కొన్నాయ ఆధ్యాత్మిక బోధనలు మరియు అద్భుతాలు చేయడం ద్వారా ఆయన ప్రసిద్ధి చెందారు. ఆయన మహాసమాధి పొందిన ప్రదేశంలోనే గొలగమూడిలో వెంకయ్య స్వామి ఆలయం నిర్మించబడింది, ఇది ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం.

# సీతారామపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ...




**సీతారామపురం పెన్ పవర్ –ఆగస్టు 23**

ఆరోగ్యకరమైన మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ తెలిపారు. శనివారం సీతారామపురం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి రహదారిపై మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాన్ని నివారించి మొక్కలు నాటి సురక్షితమైన సమాజాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్ వలి, స్థానిక నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, నేలటూరి జాషువా, ఇజ్రాయిల్, పిన్నిబోయిన రమణయ్య ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి, పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 23 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం వివిధ రకాల స్వచ్ఛంద్ర కార్యమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా నేడు “మూన్సూన్ హేఈగినే” కార్యక్రమం శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలో నిర్వహించడమైనది. ఇందులో ప్రధానంగా నిల్వ నీటి వలన వచ్చే రోగాలు, పరిసరాల అపరిశుభ్రత వలన కలిగే ప్రజా అనారోగ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించుటకు పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మరియు అన్ని సెక్షన్ ల ఆధిపతుల ఆధ్వర్యంలో పురపాలక శాఖ కార్మికులు, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది.




# ఆర్ ఎస్ ఆర్ లో ఏఐ -సైబర్ సెక్యూరిటీ పై ప్రత్యేక సదస్సు






**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 23**

బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 22, 23 తేదీల్లో “ఆధునిక రక్షణ సాంకేతికాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ మరియు ఇండస్ట్రీ రెడినెస్” అంశాలపై రెండు రోజుల నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. ఈ సదస్సులకు సీనియర్ నావల్ వెటరన్ మరియు చీఫ్ స్ట్రాటజిక్ డిఫెన్స్ అడ్వైజర్ కమాండర్ వై.వి.వి. ప్రసాద్ గారు పాల్గొని ప్రసంగించారు. మొదటి రోజు ఆయన రక్షణ సాంకేతికాలు మరియు దేశ నిర్మాణంలో ఇంజనీరింగ్ పాత్రపై విద్యార్థులను ప్రేరేపించారు. రెండవ రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీపై ఉపన్యాసాలతో పాటు, అధ్యాపకులకు ఇండస్ట్రీ 4.0 పై సూచనలు అందించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ప్రశ్నలతో కూడిన చర్చలతో చురుకుగా సాగింది. రక్షణ సాంకేతికాలను విద్యతో అనుసంధానించి వివరించిన కమాండర్ ప్రసాద్ గారి ఆలోచనలు అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచాయి. డైరెక్టర్ డా. కె. రాజా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. పి.వి.ఎన్. రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణా రెడ్డి గార్లు, అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కమాండర్ ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలు



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 23**

నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలని జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మిఠాయి యుగంధర్ బాబు అన్నారు.పిల్లలలో సైన్స్ పట్లఆకర్షణ పెంచి మూఢనమ్మకాలు గురించి పూర్తి అవగాహన కల్పించడానికి ఆయన వండర్ సైన్సు మ్యాజిక్ ప్రదర్శనను పట్టణంలో ని బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో తలపై మంట పెట్టడం,నోట్లో శూలం గుచ్చుకోవడం, నోట్లో నుండీ లింగం తీయడం ఇలాంటివన్నీ ప్రదర్శించి వాటి వెనుక ఉన్న సైన్సును విద్యార్థులకు వివరిస్తూ, పిల్లలు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు.జనవిజ్ఞాన వేదిక సభ్యులు వెంకట రమణ కూడా కొన్ని మ్యాజిక్ ఐటమ్స్ ప్రదర్శించారు.అలాగే గిరిధర మూర్తి అభ్యుదయ గీతాలు ఆలపించారు.పిల్లలు చురుగ్గా పాల్గొని చివరన వాళ్ళ అభిప్రాయాలు తెలియజేశారు.ఇందులోకళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి,శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 23**

నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నాడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా ఆయన ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ %--% స్వతంత్ర పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన ధైర్యం, త్యాగం అపూర్వమైనవి అని కొనియాడారు. సైమన్ గో బ్యాక్ ఉద్యమంలో బ్రిటీష్ తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచినందుకు ఆయనకు ఆంధ్రకేసరి (ఆంధ్ర సింహం) బిరుదు లభించిందని గుర్తు చేశారు. 1921 అక్టోబర్ 29న ఆయన ప్రారంభించిన స్వరాజ్య దినపత్రిక తెలుగు, తమిళ భాషల్లో ప్రజలకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చినప్పటికీ పట్టుదల, ధైర్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహనీయుడిగా ఆయనను గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి అపూర్వమని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంతోష్, ఏఆర్ అదనపు ఎస్పి సత్తిరాజు, ఏఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్బి-1 సిఐ సురేష్ బాబు, సంక్షేమ ఆర్ఐ గోపీనాథ్, వాహన శాఖ ఆర్ఐ కృష్ణ, పరిపాలన ఆర్ఐ రాజా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ గ్రీన్ భాగంగా 5 లక్షల మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ముఖ్యం -కమిషనర్ పులి శ్రీనివాసులు





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.23.**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కావటి శంకర్రావు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం, విద్యార్థులతో మానవహారం, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం జరిగేదని, ప్రస్తుతం 4వ శనివారం జరుగుతుందన్నారు. నగరంలో దశల వారీగా షుమారు 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నామని, విద్యార్థులు తమ ఇళ్లల్లో నాటడానికి ఏ మొక్కలు కావాలో హెచ్ఎం కి తెలిపితే అవి నగరపాలక సంస్థ నుండి అందిస్తామని తెలిపారు. కావటి శంకర్రావు ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్చంద సంస్థ సౌజన్యంతో మొక్కలు నాటుతున్నామని, వాటిని సంరక్షించడానికి విద్యార్థులు వాటిని దత్తత తీసుకోవాలని సూచించారు. మొక్కలు పెరిగి పచ్చదనం, పర్యావరణం ఆరోగ్యకరంగా ఉండడమే కాకుండా పరిసరాల్లో చల్లని నీడ కూడా ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఈ వారం వర్షాకాలం పరిశుభ్రత నినాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. అందుకు తగిన విధంగా నగరంలో వార్డ్ లవారీగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ప్రజారోగ్య కార్మికులతో కలిసి అవగాహన ర్యాలీలు, మానవహారాలు, మాస్ క్లీనింగ్, దోమల పెరుగుదల నివారణ కోసం ఫాగింగ్, కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లు శుభ్రపరచడం, నీటి నాణ్యత పరీక్షలు చేసి సురక్షిత తాగునీరు అందుబాటులో ఉండేలా చూడడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం మానవత స్వచ్చంద సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవహారం చేపట్టి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ, ఏడిహెచ్ శాంతి, స్కూల్ హెచ్ఎం సీతారాములు, పిఎంసి చైర్మన్ ముసలయ్య, మానవత సంస్థ సెక్రెటరి సతీష్, ప్రెసిడెంట్ శ్రీనివాస్, కన్వీనర్ సాంబశివరావు, ట్రెజరర్ సాయిరామ్ పాల్గొన్నారు.

## భారతదేశాన్ని అంతరిక్ష శక్తిగా ముందుకు తీసుకెళ్లాలి

### భవిష్యత్తు శాస్త్రవేత్తలు విద్యార్థులే

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా. చదలవడా అరవింద బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 23**

నేషనల్ స్పేస్ డే సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని శంకర భారతిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని చంద్రయాన్-3 విజయం, ఇస్రో సాధనలను కొనియాడుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ - భవిష్యత్తు శాస్త్రవేత్తలు విద్యార్థులే ఆగస్టు 23, 2023న చంద్రయాన్-3 చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండింగ్ చేయడం భారతదేశానికి గర్వకారణం. ఇది మన శాస్త్రవేత్తల కృషి, దేశ సంకల్పానికి నిదర్శనం అని అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం కేవలం విజయోత్సవం మాత్రమే కాదు, యువతను శాస్త్ర పరిశోధన వైపు దారితీసే ఒక ప్రేరణ అని అన్నారు. ఆర్యభట్ట నుండి గగన్‌యాన్ వరకు భారత అంతరిక్ష రంగంలో విశేష ప్రగతి సాధించాం. ఇకపై మీరే ఆ క్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. మీరే భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. రాబోయే గగన్‌యాన్ మిషన్ ద్వారా భారతదేశం అంతరిక్షంలో మానవ ఉనికి సాధించే దిశగా అడుగులు వేస్తుందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పురాతన జ్ఞానం నుండి అనంత సాధ్యతల వరకు అనే జాతీయ అంతరిక్ష దినోత్సవం 2025 థీమ్‌ను ప్రతిబింబిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డిగ్రీకళాశాలలో అడ్మిషన్లకై విద్యార్థులకు ఆహ్వానం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 23,**

పట్టణంలోని వర్రిచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు తెలిపారు.ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇంటర్ ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు,డిగ్రీలో అడ్మిషన్ల అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని,కళాశాలలో బిఏ(రాజనీతి శాస్త్రం,ఉర్దూ), బీకామ్, బీకామ్(కంప్యూటర్స్) బీబీఏ,బీఎస్సీ(రసాయనశాస్త్రం,మ్యాథ్స్, భౌతిక శాస్త్రం, జువాలజీ, వృక్షశాస్త్రం)బి- ఒకేషనల్ హార్టికల్చర్,డిఏహెచ్ మొదలగు కోర్సులు న్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ కళాశాలల కంటే మెరుగైన సదుపాయాలు న్నాయని,కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్లు పొందాలని తెలిపారు. సందేహాల నివృత్తికి బిఏ 9441914067,బీకామ్, బీబీఏ 9493572319, బీఎస్సీ 7989886970 నంబర్లను సంప్రదించ గలని ఆయన కోరారు.

## దొరవారి సత్రం మండలంలో సురపు అగ్రహారం గ్రామం ఫారెస్ట్ ఏరియాలో పేకాట స్థావరం పై సత్రం ఎస్సై అజయ్ కుమార్ మెరుపు దాడులు

### ఐదు మంది పేకాట్ రాయుళ్లు తో పాటు 4,130 రూపాయలు నగదు స్వాధీనం



**దొరవారిసత్రం, పెన్ పవర్, ఆగష్టు 23**

ఈరోజు గౌరవనీయులైన తిరుపతి జిల్లా ఎస్పీ మరియు నాయుడుపేట డిఎస్పీ ఆదేశాల మేరకు నాయుడుపేట రూరల్ సీఐ ఆధ్వర్యంలో దొరవారి సత్రం మండలంలో సురపు అగ్రహారం గ్రామం ఫారెస్ట్ ఏరియాలో డ్రోన్ కెమెరా సహాయంతో పేకాట ఆడుతున్న ఐదుగురు ముద్దాయిలను అదుపులో తీసుకొని వారు వద్ద నుంచి 4130/- నగదు సీజ్ చేయడం జరిగిందనీ దొరవారి సత్రం మండలం లో జూదాలు నిషేధిత మత్తు పదార్థాల వాడకం రవాణా వినియోగం తో పాటు నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యవహారాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి దొరవారి సత్రం మండలం ఎస్సై అజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు

## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 23**

తిరుపతి నగరంలో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నిలవల విజయ శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం చంద్రబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతరం సూళ్లూరుపేట పట్టణంలోని కాళంగి నదిపై వంతెన నిర్మాణం చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ సీఎంకు వినతిపత్రం అందజేశారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.



## ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రం ప్రారంభం....

### నెల్లూరు జిల్లాలో మొట్టమొదటిసారిగా సాయి లక్ష్మీ జువెలర్స్ ఆధ్వర్యంలో ప్రారంభం...






**సీతారాంపురం పెన్ పవర్-ఆగస్ట్ 23**

నెల్లూరు జిల్లాలో మొట్టమొదటిసారిగా సీతారాంపురంలో ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రాన్ని సాయి లక్ష్మీ జ్యువెలర్స్ షాప్ నందు ఎయిర్టెల్ పేమెంట్స్ అధికారులు మరియు సాయి లక్ష్మి జువెలర్స్ ప్రోపరేటర్ కారం శెట్టి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు .ఈ సేవా కేంద్రంలో అన్ని బ్యాంకులు లాగానే సంబంధించిన పాస్ బుక్ ప్రింటింగ్ మరియు పేమెంట్స్ డిపాజిట్లు మరియు విత్ డ్రా లు. జరుగుతాయని ఎయిర్టెల్ పేమెంట్ ప్రతినిధులు తెలిపారు. తొలుత ఈ కార్యక్రమంలో . ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్స్.సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్. ఓంకారం నాగేశ్వరరావు. నరసయ్య మరియు తదితరులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు...



**సీతారామపురం పెన్ పవర్-ఆగస్ట్ 23**

భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి మరియు ప్రత్యేక ఆంధ్ర లో సాధనలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అడుగడుగునా ఆదర్శమని .ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి గర్జించిన ధీశాలి, వేలాదిమందిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి రేకెత్తించడమే కాక తన యావదాస్తిని ధారపోసి ప్రజల మనసులో నిలిచిపోయిన మనీషి టంగుటూరి ప్రకాశం పంతులని కొనియాడారు. ఉమ్మడి మద్రాసు నుంచి విడిపోయిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించి ఎనలేని ఖ్యాతిని తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాన్సూన్ హైజిన్ పై అవగాహన కార్యక్రమం

**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 23**

ప్రతి నెల నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర, స్వఛ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నందు మాన్సూన్ హైజిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు మున్సిపల్ కమిషనర్ వర్షాకాలం నందు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు : ఎమ్మెల్యే






**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్టు 23**

మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం రాష్ట్రంలో యువతకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసిన సందర్భంగా శనివారం అవనిగడ్డ వంతెన సెంటరులో కూటమి నాయకులు, డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా తరలివచ్చి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ క్యాలెండరు, మెగా డీఎస్సీ హామీ ఇచ్చి యువతను జగన్మోహనరెడ్డి నిలువునా మోసం చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వాలలో 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తొమ్మిది సార్లు డీఎస్సీ నిర్వహించి యువతకు ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారని గుర్తు చేశారు. ఈసారి కూడా కూటమి ప్రభుత్వంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 కుటుంబాలకు వెలుగును ప్రసాదించారని తెలిపారు. ప్రధానంగా డీఎస్సీ శిక్షణకు రాష్ట్రంలోనే ముఖ్య కేంద్రమైన అవనిగడ్డలో గత ఆరేళ్లుగా నివసిస్తూ ఇక్కడే చిరు ఉద్యోగాలు, పొలం పనులు చేసుకుంటూ కుటుంబాలకు దూరంగా ఉంటూ కఠోర శ్రమతో ఈ మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్, యువత ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం ఐటీ, ఏఐ, క్వాంటం వ్యాలీ ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత కృషి చేస్తోందన్నారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం త్వరలో గ్రూప్-1, గ్రూప్-2, మరో మెగా డీఎస్సీ ఇస్తుందని తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించనున్న అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన మెగా డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, మోర్ల రాంబాబు, నడకుదుటి జనార్ధనరావు, మెండు లక్ష్మణరావు (చంటి), బండే శ్రీనివాసరావు, జనసేన కోడూరు మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ బొప్పన భాను, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, డీసీ వైస్ చైర్మన్లు బచ్చు రఘునాథ ప్రసాద్, పరిశే చలపతి, సొసైటీ చైర్మన్లు గుత్తికొండ వరప్రసాద్, యర్రంశెట్టి సుబ్బారావు, కూటమి నాయకులు గుడివాక శివరావు, సిద్ధినేని అశోక్ నాయుడు, ఘంటసాల కన్నయ్య, పర్చూరి దుర్గాప్రసాద్, కోట రాంబాబు, అడపా శ్రీను, కర్రా సుధాకర్, మండలి రామ్మోహనరావు, కాగిత రామారావు, కొట్టే విజయ్, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), మేడికొండ విజయ్, షేక్ మొగల్ మురాద్ బేగ్, కొల్లూరి వాసు, ముళ్లపూడి శ్రీను, గరికపాటి శ్రీను, చెన్ను బాబూరావు, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కారు షెడ్‌లో అగ్నిప్రమాదం





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 23**

చిలకలూరిపేట: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న ఒక కారు షెడ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అవి వేగంగా ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే, కారు షెడ్‌లోని ఒక కారు పూర్తిగా కాలిపోయింది. షెడ్ అంతా దట్టమైన పొగ అలుముకుంది.

# గార్డ్స్ ఆధ్వర్యంలో 'టంగుటూరి' జయంతి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 23:**

పట్టణంలోని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, టంగుటూరు ప్రకాశం తొలి ముఖ్యమంత్ర టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. గార్డ్స్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాయుడు వాసు పాల్గొని మాట్లాడారు. ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు వివరించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు స్వయం కృషితో చదువుకుని న్యాయవాది వృత్తి చేపట్టారన్నారు. ఆ వృత్తిలో సంపాదించినదంతా స్వతంత్ర ఉద్యమంలో సర్వం పోగొట్టుకుని, అత్యంత దయనీయంగా చనిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు వడ్లనా సతీష్ చంద్ర, దాసరి మనోజ్ కుమార్, బెజ్జం రవి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, మాజీ వడ్డెర వెల్ఫేర్ కమిటీ సభ్యులు గుంజి వీరాంజనేయులు, షేక్ లాలూ దాదా సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు సిద్ధాంతి కరిముల్లా, ఆర్య వైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి చేవూరి కృష్ణ మూర్తి బత్తుల విక్రమ్, కురిచేటి వీర బ్రహ్మం, అన్నలదాసు బుల్లి,తదితరులున్నారు.

# గ్రామ కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 23:**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేర రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాలపై మండల గ్రామ కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అన్నారు. శనివారం భట్టిప్రోలు లో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషుబాబు అధ్యక్షత వహించారు. సాయిబాబా మాట్లాడుతూ మండల కమిటీ పూర్తిస్థాయిలో ఏర్పాటు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా గ్రామాల కమిటీలను వెంటనే పూర్తి చేసి జిల్లా కమిటీకి పంపాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.అధ్యక్ష వహించిన శేషుబాబు మాట్లాడుతూ ఒక్కో కమిటీలు పదిమంది సభ్యులు ఉండాలని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు ఒక కమిటీలు ఉన్న వ్యక్తి మరో కమిటీ లో ఉండటం సబబు కాదని శేషుబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్పర్సన్ పరచూరి రమేష్,రాయన్న ప్రసాదరావు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు,బి మల్లికార్జునరావు, జొన్నాదులు వెంకటేశ్వర్లు,కే సుందర రావు,జి లెనిన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు మండల కమిటీ**

అధ్యక్షులుగా వాకా ఆనంద శేషుబాబు, ఉపాధ్యక్షులుగా నూతక్కి దినకర్ బాబు,యడ్ల జయశీల రావులు,ప్రధాన కార్యదర్శిగా జి లెనిన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వరి కూటి రామ మనోహర హరిప్రసాద్, వేములపల్లి సుధారాణి,పప్పుల గంగాధర్, కార్యదర్శులుగా య లవర్తి జార్జి,ఎర్రంశెట్టి పార్థసారధి,షేక్ సయ్యద్ మహమ్మద్ ఖాద్రి లు ఎంపికయ్యారు. అదేవిధంగా మండల తెలుగు యువత అధ్యక్షులుగా పోతార్లంక రాజేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మన్యపాములు జైపాల్ బీసీ సెల్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ఐటిడీపీ అధ్యక్షులుగా గోవర్ధనగిరి నవీన్ లు ఎంపికయ్యారు.

# సంప్రదాయ బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను నిర్వహించుకోండి. ఎస్పీ సతీష్ కుమార్

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 23**



వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్ళు ఏర్పాటు మరియు ఊరేగింపు కార్యక్రమాల నిర్వాహకులకు పోలీస్ వారి సూచనలు . వినాయక "విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందవలెను. ప్రైవేట్ లేదా పంచాయతీ/మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మున్సిపల్, ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు / మండపాలు ఏర్పాటు చేసి, అగ్నిమాపక చర్యల్లో బాగంగా వాటి వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన మరియు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు జాగ్రత్త వహించాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. లౌడ్ స్పీకర్లను రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎట్టి పరిస్థితులలోను ఉపయోగించరాదు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను.రాత్రి సమయాలలో పందిళ్ళు/మండపాలు లో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. ప్రజలకు, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగే విధంగా వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని, బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన పెట్టరాదు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, ఇతర మతాలకు,ఇతర రాజకీయ పార్టీల వారికి వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించరాదు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు అనగా డి.జే.లు, మందుగుండు సామాగ్రిని పేల్చడం మొదలుగునవి చేయరాదు. వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క పరిస్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే వాహనాన్ని మరియు లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్లను నియమించాలి. నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు మరియు మైనర్ లు ఉండరాదు. శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు చేయబడినవి కావున ఉత్సవ కమిటీ వారు తమ విగ్రహ ఊరేగింపు మార్గాన్ని పోలీస్ వారికి తప్పకుండా ముందస్తుగా తెలియ పరచాలి.దానికి అనుగుణంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీస్ వారు మీకు మార్గాన్ని కేటాయిస్తారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ఉత్సవ నిర్వాహకులు తమ సభ్యులను కేటాయించాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది.పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ఉద్దేశంతో పైన నిబంధనలు సూచించడం జరిగింది. కావున విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీస్ వారి నిబంధనలు పాటించాలి.ఏదైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుంది. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియ పరచాలని ప్రజలకు సూచిస్తున్నాం. ప్రజలందరూ వినాయక చవితి పండుగను సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనీ కోరుకుంటున్నాం.

# గ్రామీణ వైద్యులు పడుతున్న సమస్యల గురించి విముక్తి కల్పించండి. కొండిశెట్టి సురేష్ బాబు




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.23.**

జాతీయ ఆర్ఎంపి పిఎంపి ఫెడరేషన్ ఆత్మీయ సమావేశం ఈరోజు వైజాగ్ లో జరిగింది అలాగే ఈరోజు ఈ సమావేశానికి గ్రామీణ వైద్యులు పడుతున్న సమస్యల గురించి మరి కన్సల్ట్ ఏరియాలో మినిస్టర్ లందరికీ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత సంవత్సరం గత ప్రభుత్వానికి అలాగే ఇప్పుడు ప్రభుత్వానికి కూడా ఇవ్వటం జరిగింది ఇప్పుడు ప్రభుత్వం గతంలో 465 జీవో అనేది ఒక పాస్ చేసింది అదే 465 జీవోను ఇప్పుడు కంటిన్యూగా అమలు పరచాలని ఉద్దేశంతో మేము విశాఖ జిల్లాలో సంబంధించిన ఆర్ఎంపి పిఎంపి ఫెడరేషన్ సభ్యులతో ఈరోజు ఈ కార్యక్రమం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో సమావేశం ఈరోజు జరిగింది 465 జీవో కచ్చితంగా అమలు పరచాలి గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని ప్రస్తుత ప్రభుత్వానికి విన్నవించుతున్నము ఆ కార్యక్రమంలో జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు విశాఖ జిల్లా అధ్యక్షులు ఆర్ స్ నాయుడు జిల్లా కమిటీ నాయకులు ఆ సమావేశం లో పాల్గొన్నరు.

# వెంటనే బ్రిడ్జి నిర్మించాలి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

## కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ సింహాద్రి

**పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 23**

పాతఎడ్లంక గ్రామస్థులు చేస్తున్న నిరసన దీక్షకు అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి మద్దతు గ్రామస్తులకు అండగా ఉంటామని హామి. ప్రపోజల్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్.అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలో గత రెండు రోజులుగా వరద బాధితులు చేస్తున్న నిరసన దీక్షకు అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు గారు మద్దతు తెలిపారు. కృష్ణానది వరదల్లో తమ గ్రామం కోతకు గురవుతుందని ఇప్పటికే పలు నివాసాలు నదిలో కొట్టుకుపోయాయని ప్రభుత్వం తమకు ఏ న్యాయం చేయడం లేదంటూ గ్రామస్తులు ఆవేదనతో నిరశన దీక్షలు చేపట్టారు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్లంక గ్రామస్తులను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్లంక గ్రామ సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని గ్రామం కోతకు గురవుతున్న ప్రాంతాన్ని రక్షణ గోడ కట్టించి రక్షించాలని అన్నారు. నివాసాలు కోల్పోయిన వారికి తక్షణమే ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు.. తమ హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి 8.5 కోట్ల నిధులతో ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించడం జరిగిందని అన్నారు ఐతే ఇప్పటి ప్రభుత్వం ఆ ప్రపోజల్ పట్టించుకోవడంలేదని ఇటువంటి సందర్భాల్లో రాజకీయాలకతీతంగా స్పందించి ప్రజల సమస్యలు తీర్చాలని అన్నారు. ఎదురు మొండి బ్రిడ్జి నిర్మాణానికి తమ ప్రభుత్వం 109 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగిందని కూటమి ప్రభుత్వం వచ్చి ఆ ఎదురు ముడి బ్రిడ్జి నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉండగా ఎడ్లంక గ్రామస్తులపై ఎక్కడలేని ప్రేమ వలకబోసారని గద్దెనక్కాక వారి సమస్యలపై శీతకన్ను వేయడం ఏంటని అన్నారు ప్రభుత్వం మరియు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ దృష్టికి ఎడ్లంక సమస్యలు తీసుకువెళ్లాలని తద్వారా గ్రామాన్ని పూర్తిగా రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయగోపాల్,అవనిగడ్డ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,పాత ఎడ్లలంక మాజీ సర్పంచ్ సైకం బాబు రావు,రైతు విభాగం నాయకులు సామర్ల రాముడు,గ్రామా కన్వీనర్ నలకుర్తి రమేష్,వైసీపీ సీనియర్ నాయకులు గరికిపాటి కృష్ణారావు, దాసినేని శ్రీనివాసరావు,అన్నపరెడ్డి పరమాత్మ గరికిపాటి ఆంజనేయులు పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ నిర్ణయం చిన్న పత్రికలకు నష్టం



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 23**

ప్రభుత్వం అందించనున్న అక్రిడిటేషన్ ల నిర్ణయం చిన్న పత్రికలకు నష్టం వాటిల్లుతుందని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు కు బహిరంగ లేఖ వ్రాశారు.శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్రిడిటెషన్ మీద తీసుకున్న నిర్ణయం వల్ల నాన్ ఎంప్యానల్ మెంట్ పత్రికలు కు అన్యాయం జరుగుతున్న దని,చిన్న పత్రికలును,బడుగు బలహీన వర్గాల కు చెందిన జర్నలిస్ట్ లను అణచి వేసే కుట్ర అని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సమాచార ప్రసార శాఖ కమిషనర్ ఆఫీసు లో గత ప్రభుత్వంలో పెత్తనం చేసిన కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉన్నదని,కావున వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గతంలో సాక్షి దినపత్రిక కు రూ 500 కోట్లు ప్రభుత్వం ప్రకటనలను,నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇచ్చి,100 చిన్న పత్రికలు కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని శ్రీనివాసరావు లేఖలో వివరించారు. జర్నలిస్టు అక్రిడేషన్ కొరకు వంద నిబంధనలు ఎందుకు, రాజకీయ నాయకులకు లేని నిబంధనలు జర్నలిస్టులకు ఎందుకు జర్నలిస్టులకు డిగ్రీ తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం పేర్కొనడం సరికాదని, ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అవినీతి అంతం చేసేందుకు పోరాటం చేసి జర్నలిస్టులకు ఇన్ని నిబంధనలు పెట్టడం సరికాదని శ్రీనివాసరావు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం కు చెడ్డ పేరు తీసుకురావాలని కుట్ర చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చిన్న పత్రికలకు అనేక రాయితీలు ఇవ్వాలని, జర్నలిస్ట్ లు ఆత్మగౌరవం కు నిలువెత్తు నిదర్శనం అని,అదే విధంగా తప్పుడు వార్తలను వ్రా సే పత్రికల మీద కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.